సాక్షి ప్రకాశం

బుధవారం । 18 । అక్టోబర్ । 2023

I



దిగజారుడు రాజకీయం మానుకోండి

మాజీ ఎమ్మెల్యే దామచర్ల దిగజారుడు రాజకీయం మానుకోవాలని వైఎస్సార్ సీపీ నేత కఠారి శంకర్ అన్నారు. ఒంగోలులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.



పారదర్శకంగా ఈవీఎంల పరిశీలన

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల పరిశీలన పారదర్శకంగా జరుగుతుందని కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. ఒంగోలులో ఈవీఎంల గోడౌన్‌ను ఆయన పరిశీలించారు.

గరిష్టం/కనిష్టం
35.5/26.7

వాతావరణం

ఆకాశం నిర్మలంగా ఉంటుంది. ఉక్కపోత అధికం. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. రాత్రి చలిగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

పాత డికేటి భూములను పరిశీలించిన జేసీ



యడవల్లిలో భూముల వివరాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

పెద్దదోర్నాల: మండల పరిధిలోని యడవల్లిలో మంగళవారం జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు, సబ్ కలెక్టర్ మాధవన్ పర్యటించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అసైన్మెంట్ భూములు, డీకేటీ పట్టాలు కలిగి గత 20 సంవత్సరాల నుంచి అనుభవంలో ఉండటంతో పాటు, అన్ని విధాలా పత్రాలు కలిగి ఉన్న వారికి కన్వర్షన్ చేసి రిజిస్టర్ చేసే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అందుకోసం మండలంలోని యడవల్లిలో పర్యటించామని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. వారి వెంట తహశీల్దార్ వేణుగోపాలరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెలుదండ నాగేశ్వరరావు, వీఆర్వో చెన్నయ్య తదితరులు ఉన్నారు.

కట్టుకున్నవాడే కాలయముడు

- భార్యను కర్రతో కొట్టిచంపిన భర్త
- రోళ్లపెంట గిరిజన గూడెంలో ఘటన



భర్త చేతిలో హతమైన కుడుముల గాలెమ్మ

పెద్దదోర్నాల: కట్టుకున్న భర్తే ఆమె పాలిట కాలయముడిగా మారాడు. వారిద్దరి మధ్య చోటు చేసుకున్న చిన్నపాటి ఘర్షణల నేపథ్యంలో నిర్దాక్షిణ్యంగా కర్రతో తలపై మోది ఆమెను కడతేర్చాడు. ఈ సంఘటన పెద్దదోర్నాల మండల పరిధిలోని రోళ్లపెంట గిరిజన గూడెంలో ఆదివారం చోటు చేసుకోగా మంగళవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు..జిల్లా సరిహద్దుల్లో ఉన్న రోళ్లపెంటలో కుడుముల గాలెమ్మ (33), వెంకటేశంలు నివాసం ఉంటున్నారు. గతంలో ఇక్కడ నివాసముండే గిరిజనులందరూ వారి నివాస గృహాలను ఖాళీ చేయటంతో వీరి కుటుంబం ఒక్కటే అక్కడ ఉంటోంది. ఈ క్రమంలో ఆదివారం భార్యభర్తల మధ్య చిన్నపాటి వివాదం ఏర్పడటంతో భర్త వెంకటేశం కర్రతో భార్య తలపై గట్టిగా కొట్టడంతో ఆమె మృతిచెందింది. ఈ విషయాన్ని మృతురాలి తల్లి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయటంతో ఈ సంఘటన వెలుగు చూసింది. మృతురాలికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఎస్సై అంకమరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అన్నపూర్ణా దేవిగా వల్లూరమ్మ




వల్లూరులో అన్నపూర్ణా దేవి అలంకారం

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ తల్లి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడో రోజున అన్నపూర్ణా దేవిగా భక్తులకి దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు ప్రత్యేకంగా నిర్వహించారు. అలాగే విశేష అలంకారాలు, విద్యుత్ దీపాలంకరణ చేశారు. రాత్రికి అమ్మవారికి ఉత్సవం నిర్వహించారు. జమ్ములపాలెంలోని అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణా దేవిగా ప్రత్యేక అలంకరణలో భక్తులకి దర్శనం ఇచ్చారు.

టీడీపీ దొంగాట

తాము అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా అమాయకులను మోసం చేసిన టీడీపీ నేతలు నేడు అధికార పార్టీపై అసత్య ఆరోపణలకు తెరలేపారు. మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేదలను నమ్మించి నయవంచన చేసిన వ్యక్తులను పక్కన పెట్టుకుని నకిలీ దస్తావేజుల కుంభకోణాన్ని వైఎస్సార్ సీపీకి అంటగట్టేందుకు చేస్తున్న ప్రయత్నం దొంగే..దొంగా..దొంగా అన్న చందాన ఉందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తన రాజకీయ పబ్బం గడుపుకోవడానికి మాజీ మంత్రి బాలినేనిపై అసత్య ఆరోపణలు చేయిస్తున్నారంటూ అధికార పార్టీ నేతలు మండిపడుతున్నారు. అసలు ఈ కేసును తామే వెలికితీస్తే టీడీపీ నేతలు తమ పార్టీ నేతలపై నిందలు వేయడం సరికాదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



- నకిలీ డాక్యుమెంట్ల కేసులో అసత్య ప్రచారం
- అధికార పార్టీపై రాజకీయ కుట్ర
- నాడు నిరుద్యోగులను, పేదలను దగా చేసిన వారికి దామచర్ల అండ
- ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని దగా చేసిన టీడీపీ నేత ముత్తన శ్రీనివాసులు
- ప్లాట్ల పేరుతో పేదలను మోసం చేసిన ముత్తన, ఎద్దు శశికాంత్
- పలు స్టేషన్లలో కేసులు నమోదు
- మోసగాళ్లతో బాలినేనిపై ఆరోపణలు చేయిస్తున్న దామచర్ల
- ఛీత్కరించుకుంటున్న ప్రజలు

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా..ప్రతి పక్షంలో ఉన్నా పేదలను మోసం చేస్తూనే ఉంది. అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఇళ్లు కట్టిస్తామంటూ మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అండ్‌కో 24 వేల మంది పేదల దగ్గర డబ్బులు కట్టించుకుని దగా చేశారు. అధికారం పోయిన తర్వాత కూడా పేదలకు ఇళ్లు దక్కనీయకుండా దామచర్ల తన అనుచరులతో కోర్టులో కేసు వేయించి అడ్డుకున్నారు. ఈయనను ఆదర్శంగా తీసుకున్న అనుచరగణం ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని కోట్లు దోచేశారు. మరొకరు ప్లాట్లు ఇప్పిస్తామని మోసం చేశారు. వీరిని అడ్డం పెట్టుకుని దామచర్ల కుట్ర రాజకీయాలకు తెరతీశారు. వీరితో పత్రికా విలేకర్ల సమావేశం నిర్వహించి నకిలీ డాక్యుమెంట్ల మరక అధికార పార్టీకి అంటించేందుకు యత్నించడంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒంగోలు తాలూకా పోలీసులు చేసిన దాడుల్లో నకిలీ డాక్యుమెంట్లు, నకిలీ స్టాంపులు బయటపడ్డాయి. కేసు తీవ్రతను ఎస్పీ మలికాగర్గ్ పసిగట్టారు. దర్శి డీఎస్పీ అశోక్ వర్ధన్‌తో కూడిన సిట్‌ను ఏర్పాటు చేశారు. తవ్వేకొద్దీ గుట్టలకొద్దీ డాక్యుమెంట్లు బయటపడటంతో సిట్‌ను డీఎస్పీ స్థాయి నుంచి ఏఎస్పీ స్థాయి అధికారికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసును తమకు అనుకూలంగా మలుచుకొని అధికార వైఎస్సార్ సీపీపై, ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డిపై బురద జల్లే కార్యక్రమానికి తెరలేపారు దామచర్ల. అందుకు టీడీపీలోని తన తొత్తులను ఇరువురిని ఉసిగొల్పి ఒంగోలులో భూదందాల్లో, నకిలీ వ్యవహారంలో బాలినేని అనుచరుల పాత్ర ఉందంటూ మీడియా సమావేశాలు పెట్టించి ఆరోపణలు గుప్పించారు. అసలు నకిలీ డాక్యుమెంట్లు, నకిలీ స్టాంపుల వ్యవహారంపై ఒంగోలు పోలీసులు కేసు పెట్టినప్పుడే బాలినేని శ్రీనివాస రెడ్డి ఆ కేసులో ఎవరున్నా కఠినమైన చర్యలు తీసుకోవాలని మీడియాతోనే మాట్లాడి తన వైఖరిని తెలియజేశారు. అధికార వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నా, తన అనుచరులు ఉన్నా ఎలాంటి ఒత్తిడులను పోలీసులపై తీసుకురానని కూడా స్పష్టం చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్, ఎస్పీ మలికాగర్గ్‌లను స్వయంగా కలిసి స్పష్టం చేశారు కూడా. నాలుగు రోజుల క్రితం ఎన్‌ఎస్‌పీ గెస్ట్ హౌస్‌లో ఇద్దరు అధికారులతో స్వయంగా కలిసి కేసు దర్యాప్తును వేగంగా చేపట్టండని సూచించారు. అయితే ఇదిలా ఉంటే దామచర్ల జనార్దన్ మాత్రం తన టీడీపీ యువజన పార్టీ అధ్యక్షుడు ముత్తన శ్రీనివాసులు, మరో నాయకుడు ఎద్దు శశికాంత్ భూషణ్‌లతో మీడియా సమావేశాలు ఏర్పాటు చేయించి మరీ బాలినేని శ్రీనివాస రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయించారు. ఆరోపణలు చేస్తున్నవారి గతం అంతా నేరాలమయం కావడం గమనార్హం.

ఉద్యోగాల పేరుతో మోసం..

తెలుగు యువత అధ్యక్షుడు ముత్తన శ్రీనివాసులు, అతని తమ్ముడు ముత్తన నాగరాజుతో కలిసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ రూ.కోట్లు కొల్లగొట్టారు. నగరంలోని ముంగమూరు రోడ్డులో తమ్ముడు నాగరాజుతో కలిసి ముత్తన శ్రీనివాసులు నాగ్‌మ్యాన్ పవర్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేశాడు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వందల మంది వద్ద రూ.కోట్లలో వసూలు చేశారు. ఒక్క ఉద్యోగం కూడా ఇప్పించకుండా నిరుద్యోగులను, అమాయకులను నిలువునా మోసం చేశారు. వీరిపై ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌తో పాటు పలు పోలీస్ స్టేషన్లలో కేసులు కూడా నమోదయ్యాయి. ఫేక్ నోటిఫికేషన్ ఆర్డర్లు ఇచ్చి మొత్తం రూ.2.70 కోట్లు నిరుద్యోగుల వద్ద తీసుకున్నారు. వీరి దుర్మార్గాలకు బలైన వారు వందల్లో ఉన్నారు. వీరిలో ఒంగోలు సమతా నగర్‌కు చెందిన కుంచాల వెంకటేశ్వర్లు కూడా ఒక బాధితుడు.

కుండల వ్యాపారినీ వదల్లేదు...

అదేవిధంగా నగరంలోని బాపూజీ మార్కెట్ వద్ద కుండల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పెట్లూరు కోటేశ్వరరావును ఇరువురు టీడీపీ నేతలు నిలువునా మోసం చేశారు. తెలుగు యువత అధ్యక్షుడు ముత్తన శ్రీనివాసులు, మరో నాయకుడు ఎద్దు శశికాంత్ భూషణ్ ప్లాట్లు ఇప్పిస్తామని కోటేశ్వరరావు వద్ద తొలుత రూ.11 లక్షలు తీసుకున్నారు. బ్యాంకులో ఉన్న ప్రాపర్టీని ఇప్పిస్తామని నమ్మించి డబ్బులు తీసుకొని మోసం చేశారు. కోటేశ్వరరావు నిలదీయటంతో మామిడిపాలెంలో మూడు ప్లాట్లు ఉన్నాయని నమ్మబలికి డీకే పట్టాలు చూపించి అగ్రిమెంట్‌లు రాసిచ్చారు. మరో రూ.15 లక్షలు కూడా తీసుకున్నారు. తీరా ఆ స్థలం వద్దకు వెళితే అది ఒంగోలు నగర పాలక సంస్థకు చెందిందిగా అధికారులు గుర్తించారు. అగ్రిమెంట్ రాసిచ్చి కూడా ప్లాట్లు స్వాధీనం చేయకుండా మోసం చేసినందుకు కోటేశ్వరరావు పోలీసులను ఆశ్రయించాడు. ఇలా నిరుద్యోగులను, పేదలను నిలువునా దగా చేసిన వారిని ముందుపెట్టి అధికార పార్టీ నేతలను, ముఖ్యంగా బాలినేనిని విమర్శిస్తూ ఉండటాన్ని ప్రజలు ఛీత్కరించుకుంటున్నారు.

అవినీతికి కేరాఫ్ దామచర్ల



నకిలీ పట్టాలు అంటగట్టి మోసం చేశారంటూ పట్టాలను చూపిస్తున్న పెట్లూరి కోటేశ్వరరావు

ఒంగోలు: అవినీతి అక్రమాలకు కేరాఫ్ ఎవరైనా ఉన్నారంటే అది దామచర్ల జనార్దన్‌రావే అని వైఎస్సార్ సీపీ జిల్లా అధికారప్రతినిధి కావాటి రవికుమార్ ధ్వజమెత్తారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అబద్ధాన్ని వందమంది చేత పలికించడం ద్వారా వాస్తవం చేయాలనే ఆటలు ఇక చెల్లవన్నారు. సాయం కోసం వచ్చేవారికి బాలినేని నివాసం తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని అంతే తప్ప నమ్మినవారిని మోసం చేయడం, బ్యాంకులకు అప్పులు ఎగ్గొట్టడం అనేది బాలినేని కుటుంబ చరిత్రలోనే లేదన్నారు. నకిలీ దస్తావేజులు సృష్టించి ప్రజలను మోసం చేసిన వ్యక్తులతో విలేకరుల సమావేశాలు పెట్టిస్తున్నారని విమర్శించారు. భూదందాలు, భూకబ్జాలకు కేరాఫ్‌గా టీడీపీని మార్చారని విమర్శించారు. ఎస్ఎన్‌పాడు మండలం మాచవరం నుంచి జీవనం కోసం పట్టణానికి వచ్చిన పెట్లూరి కోటేశ్వరరావును నమ్మించి డబ్బులు తీసుకున్నారని తెలిపారు. బ్యాంకులో తనఖా ఉన్న ఆస్తికి అగ్రిమెంట్లు రాసిచ్చి మోసం చేసిన మీ పార్టీ నాయకులకు సంబంధించి వాస్తవాలను బహిర్గతం చేస్తున్నామని, దమ్ముంటే బాధితునికి న్యాయం చేసేందుకు ముందుకు రావాలని సవాల్ విసిరారు. రూ. 51 లక్షలు మోసం చేశారని, ఇదేనా టీడీపీ ప్రజానీకానికి ఇచ్చే భరోసా అంటూ ప్రశ్నించారు. పెట్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ తాను బతుకుదెరువుకోసం నగరానికి 30 ఏళ్ల క్రితం వచ్చానని, రియల్ ఎస్టేట్‌లో సంపాదించిన సొత్తును మొత్తం కరోన సమయంలో అవసరం అంటూ జబర్దస్తీ శ్రీను, శశికాంత్‌భూషణ్ అనేవారు తీసుకుని చివరకు నకిలీ పట్టాలు అంటగట్టారన్నారు. దీనిపై పలు మార్లు అడుగుతున్నా సమాధానం రావడంలేదని, ఈ నేపథ్యంలో తనకు న్యాయం ఏదైనా జరుగుతుంది అంటే అది ఒక్క బాలినేని వాసన్న ద్వారా మాత్రమే అని తాను నేడు బయటకు వచ్చానన్నారు. తనకు మోసం చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. నగర యువజన విభాగం అధ్యక్షుడు కాకుమాను సునీల్‌రాజ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ జలీల్, 23వ డివిజన్ కార్పొరేటర్ ఇంతిజార్, తుల్లి పాల్గొన్నారు.

శరవేగంగా మెడికల్ కాలేజీ పనులు

- వచ్చే ఏడాది మార్కాపురం మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ అడ్మిషన్లు
- పశ్చిమ ప్రకాశం ప్రజలకు అందుబాటులోకి అత్యాధునిక వైద్యసేవలు
- సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు
- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి వెల్లడి



మెడికల్ కాలేజీలో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం వలన పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురంలో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, వచ్చే ఏడాది సెప్టెంబరు నాటికి ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ముఖ్య ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మెడికల్ కళాశాల నిర్మాణ పనులు, జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. మెడికల్ కాలేజీ నిర్మాణం పనులు చేపట్టిన మేఘా ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ వైద్య మౌళికాభివృద్ధి సంస్థ జోనల్ అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పురోగతిని వివరించారు. మొత్తం రూ.475 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మిస్తున్నారని, 150 మంది విద్యార్థులు కూర్చునేలా వివిధ బ్లాక్‌ల నిర్మాణం, ఆపరేషన్ థియేటర్, హాస్టల్స్, డాక్టర్స్ క్వార్టర్స్ ఇంకా వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఇందులో మెయిన్ హాస్పిటల్ బ్లాక్, సెంట్రల్ డ్రగ్ స్టోర్స్, గరల్స్, బాయ్స్ హాస్టల్స్, స్టూడెంట్ నర్సెస్ హాస్టల్స్, సెంట్రల్ కిచెన్, డైనింగ్ హాలు, నర్సింగ్ కాలేజీ తదితర పనులు జరుగుతున్నట్లు తెలిపారు. మొత్తం 18 బ్లాక్‌ల్లో నిర్మాణం చేపట్టామని, 50.33 ఎకరాల విస్తీర్ణంలో పనులు చేస్తున్నట్లు వివరించారు. త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి వారిని కోరారు. అనంతరం జిల్లా వైద్యశాలలో నిర్మాణంలో ఉన్న 233 బెడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ మార్కాపురం, పొదిలిలో నూతన వైద్యశాలలు కూడా ఇటీవలే ప్రారంభించుకున్నామన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తయితే పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు ఉచితంగా లభిస్తాయని, ఇప్పటికే 41 మంది వైద్యులను ప్రభుత్వం నియమించిందని చెప్పారు. ఈయన వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీర్జా షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్ సీహెచ్ బాల మురళీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, జెడ్పీటీసీ నారు బాపనరెడ్డి, ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి, కౌన్సిలర్ హర్షిత, జేసీఎస్ పట్టణ కన్వీనర్ పత్తి రవిచంద్ర, పార్టీ నాయకులు చాగంటి వెంకటరెడ్డి, గుంటక చెన్నారెడ్డి, కోఆప్షన్ సభ్యులు అమీరుల్లాఖాన్, ఆసీఫ్‌ఖాన్, జోనల్ అధికారి విజయభాస్కర్, మేఘా కంపెనీ ప్రతినిధి శిరిడిసాయి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

జిల్లాలో భూ ఆక్రమణలపై సిట్ ఏర్పాటు

- జేసీ శ్రీనివాసులు వెల్లడి



మాట్లాడుతున్న జేసీ శ్రీనివాసులు, పక్కన సబ్‌కలెక్టర్ సేతు మాధవన్

మార్కాపురం టౌన్: జిల్లాలో ఒంగోలు, కనిగిరి, మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లలో భూ ఆక్రమణలపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రత్యేక సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) ఏర్పాటు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన మార్కాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఫేక్ రిజిస్ట్రేషన్స్, ఫేక్ డాక్యుమెంట్లు, పాస్‌బుక్‌లు, పట్టాలపై సిట్ దర్యాప్తు చేస్తోందని తెలిపారు. సిట్‌కు జేసీ చైర్మన్‌గా ఉంటారని, ఇందులో స్థానిక పోలీసు అధికారులు, సబ్ రిజిస్ట్రార్, రెవెన్యూ అధికారులు సభ్యులుగా ఉంటారని చెప్పారు. మార్కాపురం సబ్‌డివిజన్‌లో సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో డీఎస్పీ, సబ్ రిజిస్ట్రార్, ఇద్దరు డిప్యూటీ తహశీల్దార్లు, వీఆర్వోలు సభ్యులుగా ఉంటారని, కనిగిరి పరిధిలో కనిగిరి ఆర్డీవో ఆధ్వర్యంలో సిట్ పనిచేస్తుందని తెలిపారు. నిజమైన లబ్ధిదారులను బెదిరించడం, ఫేక్ డాక్యుమెంట్లపై దర్యాప్తు చేస్తామని చెప్పారు. ఒంగోలులో జరుగుతున్న దర్యాప్తులో భాగంగా కొంత మందిని అరెస్టు చేశారని చెప్పారు. రాబోయే 15 నుంచి 20 రోజుల్లో దర్యాప్తు జరిపి నిందితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడుతామన్నారు. ప్రెస్‌మీట్‌లో జాయింట్ కలెక్టర్‌తోపాటు సబ్‌కలెక్టర్ సేతు మాధవన్ పాల్గొన్నారు. అనంతరం గోగులదిన్నెలో అసైన్‌మెంట్ ల్యాండ్‌లను పరిశీలించారు.

ముగిసిన సీబీఎస్ఈ సౌత్‌జోన్ రైఫిల్ షూటింగ్ పోటీలు



సిల్వర్ మెడల్ అందుకున్న ఎస్‌వీఎస్ అనన్య

ఒంగోలు: సీబీఎస్ఈ సౌత్‌జోన్ రైఫిల్ షూటింగ్ పోటీలు మంగళవారం నగరంలోని నెక్స్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూలులో మంగళవారంతో ముగిశాయి. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవుల్లోని సీబీఎస్ఈ పాఠశాలలకు చెందిన దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 12 వ్యక్తిగత విభాగాలు, 12 టీం ఈవెంట్లుగా రైఫిల్, పిస్టల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో రాణించిన వారు త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు సౌత్‌జోన్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా బహూకరించారు. నెక్స్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ ఈ పోటీలు ఆదివారం నుంచి జరుగుతున్నాయన్నారు.

విజేతల వివరాలు ఇలా..

పిస్టల్ షూటింగ్ విజేతల వివరాలు:

అండర్ 14 బాలికలు:
యుక్త బి(తిరుచ్చి), జై రక్షయ ఆర్ (కడలూర్), సుభ్రతాదేవి (కోయంబత్తూరు), జి.లోకజ్ఞ (కడప)

అండర్ 14 బాలురు:
హేమేశ్వర్ (చెన్నై అన్నానగర్), రషీద్‌బేగ్ (కాంచీపురం), అశ్విన్ ఆర్ (చెన్నై), ప్రణవికృతన్ (కోయంబత్తూర్), నిట్టీష్ సాయి (చెన్నై)

అండర్ 17 బాలికలు:
పుల్లగూర మనస్విని (కడప), ఎల్.మిషిత శ్రీ (అన్నానగర్), సంజన ఆర్ (పుదుచ్చేరి), వర్షిణి ఎ (చెన్నై), నిట్టీష (చెన్నై)

అండర్ 17 బాలురు:
విరజ గిరీష్ రాందాస్ (చెన్నై), అనిరుధ్ (సేలం), సంజయ్ కేశవ్ (థేన్), ఎ.అనంత్ (పుదుచ్చేరి), సిద్దార్థ వై (చెన్నై)

అండర్ 19 బాలికలు:
సాయికిషోరి ఎస్ఎం (అరియలూర్), నిషితాశ్రీ (జల్లాడియన్ పేట), పూజశ్రీ ఎం (గోపాలపురం చెన్నై), రమ్యా ఎస్ (సౌత్ ఆర్కోట్ తమిళనాడు)

అండర్ 19 బాలురు:
అభిషేక్‌జెనో (తిరువల్లూరు), నమన్ సింగ్ (సికింద్రాబాద్), శ్రీనివాస్ పార్థసారథి జి (మధురై), సర్వేస్ చంద్రన్ ఆర్ (పుదుచ్చేరి), రోహెయిల్ అయ్‌మాన్ ఏఎస్ (ఈరోడ్)

రైఫిల్ షూటింగ్ విజేతలు:

అండర్ 14 బాలికలు:
ఆహానారాతి (విశాఖ), నివేదిత నాయర్ (కోయంబత్తూర్), విశ్మిత (కన్యాకుమారి), ఏఆర్ఎస్ అత్విత (చెన్నై), తిష (నాచారం)

అండర్ 14 బాలురు:
నాగ వెంకట రాజా రమేష్ (విజయవాడ), అభ్యున్ హరీస్ పానికర్ (హైదరాబాద్), అక్షయ్ రాజ్ (చెన్నై), శ్రావణ్ (చెన్నై), అబ్దుల్ రహిమాన్ (నిజామాబాద్)

అండర్ 17 బాలికలు:
యాషికా షిరోజ్‌మోజ్ (మల్కాజ్‌గిరి), మనేషికా తరణి (మణికరన్ పాలాయం), అభిషేక్ మహేశ్వరి (బండ్లగూడ), జోషికా (కోయంబత్తూర్), ద్రిష శ్రీ(తంగల్ చెన్నై)

అండర్ 17 బాలురు:
జైవంత్ దాస్ (కోయంబత్తూర్) పృథ్వీ సాకేత్ ఠాకూర్ (హైదరాబాద్), తరుగ శ్రీజిత్ కృష్ణ (హైదరాబాద్), విశ్వ (చెన్నై), హర్షిత్ (చెన్నై)

అండర్ 19 బాలికలు:
ఇలాకియా ఆర్ (కోయంబత్తూర్), అనన్య (ఆర్మీ పబ్లిక్ స్కూల్, రామకృష్ణాపురం సికింద్రాబాద్), జోషిత ప్రసన్న (కోయంబత్తూర్), టి.అంజని, జి.తరిణి (నెక్స్‌జెన్),

అండర్ 19 బాలురు:
అశ్వత్థరామ్ (చెన్నై), అరవింద్ కృష్ణ (చెన్నై), వేదాంతం శ్రీచక్ర మిథేరే (సికింద్రాబాద్), రగుల్ ప్రణీత్ (చెన్నై) కవిన్ జి (కాలాపట్టి కోయంబత్తూర్ రోడ్).

రైతులను ఆదుకుంటున్నాం

- వ్యవసాయానికి పగటి పూట 9 గంటలు ఇస్తున్నాం
- వ్యవసాయానికి జిల్లాలో కొత్తగా 54 వేలు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- అందుకోసం 20 కొత్తగా 20 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు
- ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ కేవీజీ.సత్యనారాయణ



సత్యనారాయణ, ఎస్ఈ

ఒంగోలు సబర్బన్: వ్యవసాయానికి పగటి పూట 9 గంటలు విద్యుత్ ఇచ్చి అన్నదాతలను ఆదుకుంటున్నామని ఏపీసీపీడీసీఎల్ జిల్లా ఎస్ఈ కేవీజీ సత్యనారాయణ చెప్పారు. ఈ మేరకు ఆయన స్థానిక విద్యుత్ భవన్‌లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వ్యవసాయానికి ఇస్తున్న విద్యుత్ సరఫరాకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. కొన్ని పత్రికలు, కొంతమంది కావాలని ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వ్యవసాయానికి పగటి పూట 9 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. కొన్ని పత్రికలు పగటి పూట 6 గంటలు మాత్రమే వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఇస్తున్నారని అసత్య కథనాలు రాస్తున్నారని, అవన్నీ అవాస్తవాలని కొట్టిపారేశారు. వర్షాలు పడటం ఆలస్యం అయిన కారణంగా జిల్లా వ్యాప్తంగా రైతులు ఆరుతడి పంటలు సాగుచేస్తున్నారని, బోర్ల కింద ఇతర పంటలు, తోటలకు కూడా నీటి తడులు పెడుతున్నారన్నారు. బోర్లు ఎక్కువగా వాడటం వలన రోజుకు జిల్లాలో విద్యుత్ వాడకం అధికం అవుతోందన్నారు. గతంలో ప్రతి రోజూ జిల్లాలో 10 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం అవుతుంటే, అదికాస్తా ప్రస్తుతం 13 మిలియన్ యూనిట్లుగా ఉందన్నారు. అంటే ప్రతి రోజూ 3 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం అధికంగా ఉందని చెప్పారు. అయినా ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. విద్యుత్ లైన్లలో మరమ్మతులు, లైన్లకింద చెట్ల కొమ్మలు కొట్టడానికి నిర్వహణ కింద ముందుగా చెప్పిమరీ విద్యుత్‌ను కేవలం రెండు, మూడు గంటల వ్యవధిలో సరఫరా ఆపి తిరిగి యధావిధిగా ఇస్తున్నామన్నారు. దానిని సాకుగా చూపి కొందరు రాద్ధాంతం చేయటం సరికాదని కొట్టిపారేశారు. జిల్లాలో మొత్తం 2.42 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. ఈ నాలుగేళ్లలో జిల్లాలో కొత్తగా 54 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని, అందుకోసం 20 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు కూడా అదనంగా ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు వర్షాలు పడకపోయినా బయట నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేసిమరీ ప్రజలకు ముఖ్యంగా రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తుందని ఎస్ఈ వెల్లడించారు.

ఆర్టీవో కార్యాలయానికి భూమిపూజ

మార్కాపురం రూరల్: పశ్చిమ ప్రకాశంలోని 14 మండలాల పరిధిలో మోటారు వాహనాల తనిఖీకి డివిజన్ కేంద్రమైన మార్కాపురం మెడికల్ కళాశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయం, ఫిట్‌నెస్ సెంటరుకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మంగళవారం భూమిపూజ చేశారు. మార్కాపురం డివిజన్ వాహనదారులకు ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని చెప్పారు. ఆర్టీఓ అమర్‌నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కార్యాలయం చిన్నదిగా ఉండటంతో పాటు ఫిట్‌నెస్‌కు వచ్చే వాహనాల తనిఖీకి ఇబ్బందికరంగా ఉండటంతో నూతన కార్యాలయ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా ఆమోదం తెలిపిందని, దీనితో మెడికల్ కళాశాల పక్కనే 5 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని ఎమ్మెల్యేకు వివరించారు. సుమారు రూ.2 కోట్ల వ్యయం కానున్నట్లు భావిస్తున్నామని, త్వరలో విద్యుత్ సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి షంషేర్ ఆలీ బేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ అరుణా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ బాపన్‌రెడ్డి, మయూరి ఖాశీం, పార్టీ ప్రధాన కార్యదర్శి పత్తి రవిచంద్ర, వార్డు ఇన్‌చార్జి ఆసీఫ్‌ఖాన్, బూదాల సతీష్, ముత్తారెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.



ఫిట్‌నెస్ తనిఖీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ

పక్కాగా 'మార్గదర్శిని' అమలు

● కలెక్టర్ దినేష్‌కుమార్



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం అమలు చేస్తున్న మార్గదర్శిని కార్యక్రమాన్ని విధిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనంలో మార్గదర్శిని కార్యక్రమం అమలుపై సమీక్షించారు. తల్లిదండ్రులకు మార్గర్శినిపై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ, మేనేజ్‌మెంట్ పాఠశాలల్లో 9, 10, 11, 12వ తరగతి విద్యార్థులకు మార్గదర్శిని కార్యక్రమం ప్రతి మంగళవారం 2వ పిరియడ్ అమలు చేస్తున్నట్లు నోడల్ అధికారి సుబ్బారావు వివరించారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొంటున్నట్లు చెప్పారు. సమావేశంలో కోర్ కమిటీ సభ్యులు, డీఈఓ సుబ్బారావు, గ్రంథాలయ సెక్రటరీ, ఐటీఐ కాలేజీ ప్రిన్సిపాల్, డైట్ కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

పాహిమాం అన్నపూర్ణేశ్వరీ..



తర్లుపాడు: కేతగుడిపి కేదారేశ్వర ఆలయంలో పార్వతీదేవి..



కంభంలో భువనేశ్వరీదేవి రూపంలో వాసవీమాత



వైపాలెంలో మంగళాగౌరీదేవిగా దర్శనమిచ్చిన వాసవీమాత



చంద్రఘంట రూపంలో వ్యాఘ్ర వాహనంపై బాలా త్రిపురసుందరీదేవి



సింగరాయకొండలో అన్నపూర్ణాదేవిగా చెట్టు మహాలక్ష్మమ్మ అమ్మవారు



పెదారికట్ల శివాలయంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



భైరవకోనలో అన్నపూర్ణాదేవి రూపంలో త్రిముఖదుర్గ అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మూడో రోజు బుధవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. త్రిపురాంతకం శక్తిపీఠంలో అమ్మవారు చంద్రఘంట అలంకారంలో, భైరవకోనలో త్రిముఖదుర్గమ్మ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

\- సాక్షి నెట్‌వర్క్



ఒంగోలు అచలానంద ఆశ్రమంలో అన్నపూర్ణ అలంకారంలో గోవిందాంబ అమ్మవారు



బేస్తవారిపేటలో నటరాజేశ్వరీదేవి రూపంలో వాసవీ కన్యకా పరమేశ్వరి



మారాపురం చెన్నకేశవస్వామి ఆలయంలో ధనలక్ష్మిగా దర్శనమిస్తున్న రాజ్యలక్ష్మి అమ్మవారు





దర్శిలో మహాలక్ష్మి అలంకారంలో కనకదుర్గాభవాని



పామూరులో పార్వతీదేవి అలంకారంలో వాసవీ మాత ఉత్సవ విగ్రహం

దిగజారుడు రాజకీయం మానుకోండి

- జనం నవ్వుకుంటున్నా పదేపదే అవే ఆరోపణలా..
- ఉద్యోగాల పేరుతో మోసం చేసిన వ్యక్తులతో విలేకరుల సమావేశాలు సిగ్గుచేటు
- ఆరోపణలు నిరూపించకుంటే టీడీపీ నేతలపై పరువునష్టం దావా
- విలేకరుల సమావేశంలో వైఎస్సార్ సీపీ నేతల ధ్వజం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఒంగోలు: దిగజారుడు రాజకీయం ఇంకెన్నాళ్లు చేస్తారంటూ మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు వైఖరిపై వైఎస్సార్ సీపీ నగర కన్వీనర్ కటారి శంకర్ ధ్వజమెత్తారు. మంగళవారం ఒంగోలులోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ స్టాంపుల కుంభకోణంలో రాజకీయాలకు అతీతంగా బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు స్పష్టం చేసిన ఏకైక వ్యక్తి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అని అన్నారు. ఈ వ్యవహారంలో నిందితులు ఎవరైనా సరే వదలొవద్దని సూచించారన్నారు. అటువంటి వ్యక్తిని ఏకవచనంతో సంబోధిస్తూ దిగజారుడు విమర్శలు చేయించడం చూసి జనం నవ్వుకుంటున్నారన్నారు. సీవీఎస్ క్లబ్ స్థలాన్ని లీజుకు ఇస్తే దాన్ని కబ్జా అని ఆరోపించడాన్ని ఖండిస్తున్నానన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కొత్తపట్నం మండలంలో బాలినేనికి లభిస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న తనపై చేసిన నీచమైన ఆరోపణలకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. లేదంటే టీడీపీ కార్యాలయానికి మీడియా సమక్షంలో వస్తా.. అక్కడే ప్రమాణానికి సిద్ధం కావాలని సవాల్ విసిరారు. డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ మాట్లాడుతూ.. శ్రీకరి వెంచర్‌కు సమీపంలో తన ఎకరా భూమిని డెవలప్‌మెంట్‌కు ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. పరువు నష్టం దావా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని టీడీపీ నేతలను హెచ్చరించారు. పొగాకు ఉత్పత్తిదారుల సమాఖ్య చైర్మన్ వాకా బసివిరెడ్డి మాట్లాడుతూ.. శ్రీకరి వెంచర్ వల్ల ఒంగోలుకు క్రేజ్ పెరుగుతుందని, దామచర్ల జనార్దన్ మరో వంద జన్మలు ఎత్తినా అటువంటి వెంచర్ తెచ్చే సత్తా లేదని విమర్శించారు. తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలుంటే ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు.

వైఎస్సార్ సీపీ ఒంగోలు ఒకటో క్లస్టర్ ఇన్‌చార్జి రాయపాటి అంకయ్య మాట్లాడుతూ.. రూ.15 లక్షల విలువ చేసే భూమికి రూ.1.30 కోట్ల నష్టపరిహారం ఇప్పించడం ద్వారా ప్రభుత్వం ముక్తినూతలపాడు పొలాల్లో గుండా హైవే నిర్మాణం పూర్తి చేసిందన్నారు. అయితే దానికి ముక్తినూతలపాడుకు చెందిన టీడీపీ నేత హైవే చుట్టుపక్కల మాగుంట, బాలినేనికి భూములు ఉన్నాయంటూ ప్రచారం చేశారని, మరి గత ఐదేళ్ల పాలనలో ఎందుకు నోరెత్తలేదని ప్రశ్నించారు. టీకొట్ల వద్ద ఊకదంపుడు విమర్శలు మాని అర్థవంతమైన రాజకీయం చేయడం నేర్చుకోవాలని హితవు పలికారు. నగర మూడో క్లస్టర్ ఇన్‌చార్జి గంటా రామానాయుడు మాట్లాడుతూ.. కొండపై సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం స్థలాన్ని చదును చేస్తే భూకబ్జా అంటూ ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. 16వ డివిజన్ కార్పొరేటర్ శ్రీరామ నాగభూషణం మాట్లాడుతూ.. 2014–19 మధ్య భూఆక్రమణలకు పాల్పడింది టీడీపీ నేతలేనని ప్రజలందరికీ తెలుసన్నారు.

11వ డివిజన్ కార్పొరేటర్ గంగవరపు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజల సొమ్ము కొల్లగొట్టి జైల్లో ఉన్న నాయకులు ఎవరో ప్రజలకు తెలుసని, మీకు అంటిన బురదను సమాజంలో ఉన్న అందరికీ పూయాలనే ఆలోచన అవివేకమన్నారు. అభివృద్ధి పనులకు, పేదల సంక్షేమానికి అడ్డుగోడలా నిలవడమే కాకుండా యరజర్ల వద్ద ఇళ్ల స్థలాలపై కోర్టులో కేసులు వేసిన టీడీపీ నేతలకు బాలినేనిని విమర్శించే స్థాయి లేదని స్పష్టం చేశారు.

వేగంగా పెండింగ్ కేసుల దర్యాప్తు

- కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు
- ఎస్పీ మలికా గర్గ్ స్పష్టీకరణ

ఒంగోలు సబర్బన్: పెండింగ్ కేసుల దర్యాప్తులో వేగం పెంచాలని పోలీస్ అధికారులను ఎస్పీ మలికా గర్గ్ ఆదేశించారు. మంగళవారం ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డుల పరిశీలన అనంతరం కేసుల దర్యాప్తు విషయమై ఒంగోలు డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డికి పలు సూచనలిచ్చారు. కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని సిబ్బందికి స్పష్టం చేశారు. చిన్న కేసు అయినా శ్రద్ధగా దర్యాప్తు చేయాలని సీఐ జగదీష్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో రికార్డులు సక్రమంగా ఉన్నాయని, సిబ్బంది పనితీరు బాగుందని చెప్పారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ మలికాగర్గ్

జనరంజకంగా జగనన్న పాలన

● గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కేపీ

కొనకనమిట్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలనలో ప్రతి గడపలో సంతోషం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం గొట్లగట్టు గ్రామ సచివాలయ పరిధిలోని నాయుడుపేట ఎస్సీ కాలనీ, హరిజన కాలనీ, నాయుడుపేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ప్రజలు చెప్పిన సమస్యలను నోట్ చేసుకుని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తొలుత ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ ఏడుకొండలు, ఎంపీటీసీ ఉడుముల రామనారాయణరెడ్డి, పార్టీ నేతలు గాడి కోనేటిరెడ్డి, వెంకటకొండయ్య, సొసైటీ చైర్మన్లు ఉడుముల కాశిరెడ్డి, కామసాని వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సాని కొమ్ము తిరుపతిరెడ్డి, ఏలూరి సంజీవరెడ్డి, ఉన్నం శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, ఏపీఎం గోపాలకృష్ణారెడ్డి, వీఆర్‌ఓ దిలీప్‌కుమార్, సచివాలయ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

పారదర్శకంగా ఈవీఎంల పరిశీలన

- వచ్చే నెల 10వ తేది నాటికి పూర్తి చేస్తాం
- ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సీ) పారదర్శకంగా సాగుతోందని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మామిడిపాలెం ఈవీఎం గోడౌన్‌లో ఎఫ్ఎల్‌సీ నిర్వహణ, ఈవీఎంలను భద్రపరుస్తున్న తీరును పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. బెంగళూరు బెల్ సంస్థ నుంచి వచ్చిన 16 మంది సాంకేతిక నిపుణులు ఈవీఎంల పరిశీలనలో నిమగ్నమయ్యారని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గుర్తులను ఈవీఎంల్లో లోడ్ చేసి పనితీరు, కచ్చితత్వాన్ని నిపుణులు పరిశీలిస్తున్నారన్నారు. పరీక్షించిన ఈవీఎంలను ర్యాండమైజేషన్ కోసం పక్కనే ఉన్న మరో గోడౌన్‌లో భద్రపరుస్తున్నట్లు తెలిపారు. తిరస్కరణలకు గురైన ఈవీఎంల వివరాలు వెంటనే ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు. నవంబర్ 10వ తేదీ నాటికి ఎఫ్ఎల్‌సీ పూర్తిచేస్తామన్నారు. డీఆర్ఓ శ్రీలత, ఏఎస్పీ అశోక్ బాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ ప్రతినిధి దామరాజు క్రాంతి కుమార్, ఇతర పార్టీల ప్రతినిధులు స్వరూప్, రసూల్, రాజశేఖర్, సత్యం తదితరులు ఉన్నారు.



ఈవీఎం గోడౌన్ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

చీటింగ్‌లో 'పట్టభద్రుడు'!

- షేర్‌చాట్ యాప్ ద్వారా అమ్మాయిలతో పరిచయం
- వారితో తీసుకున్న ఫొటోలు మార్ఫింగ్ చేసిన యువకుడు
- అశ్లీల ఫొటోల పేరుతో బెదిరించి డబ్బు గుంజిన వైనం
- నిందితుడి వివరాలు వెల్లడించిన సీఐ రంగనాథ్

సింగరాయకొండ: డిగ్రీ చదువుకున్న ఓ యువకుడు జులాయిగా తిరుగుతూ చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. షేర్‌చాట్ యాప్‌లో అమ్మాయిలను పరిచయం చేసుకుని వారితో కలిసి దిగిన ఫొటోలను మార్ఫింగ్ చేయడం.. అశ్లీల ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తానని బెదిరించి డబ్బు గుంజడం ప్రారంభించాడు. ఓ యువతి చేసిన ఫిర్యాదుతో ఆ 'పట్టభద్రుడి' ఆగడాలకు సింగరాయకొండ పోలీసులు చెక్ పెట్టారు. మంగళవారం సింగరాయకొండ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలను సీఐ దాచేపల్లి రంగనాథ్ వెల్లడించారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామానికి చెందిన లంకా రాజేష్(23) చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. సోషల్‌మీడియా సైట్ల ద్వారా యువతులు, మహిళలకు మెసేజ్‌లు పంపుతూ వారితో పరిచయం పెంచుకునేవాడు. ఈ క్రమంలో సింగరాయకొండకు చెందిన ఓ యువతితో దిగిన ఫొటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేశాడు. 'సోషల్ మీడియాలో పెడతా, మీ బంధువులకు పంపిస్తా' అని బెదిరించాడు. ఈనెల 5వ తేదీ మధ్యాహ్నం ఆ యువతి ఇంటికి వచ్చిన రాజేష్ ఆమె గొంతుపై కత్తి పెట్టి చంపుతానని బెదిరించి రూ.20 వేలు తీసుకెళ్లాడు. ఈనెల 11వ తేదీన ఆ యువతి బంధువులకు అశ్లీల ఫొటోలు పంపాడు.

రాజేష్ ఆగడాలను భరించలేని ఆ యువతి సీఐ దాచేపల్లి రంగనాథ్‌ను కలిసి మొరపెట్టుకుంది. విషయాన్ని సీఐ నేరుగా ఎస్పీ మలికా గర్గ్ దృష్టికి తీసుకెళ్లారు. ఒంగోలు డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి ఆధ్వర్యంలో సీఐ రంగనాథ్‌తో కూడిన ప్రత్యేక బృందం మంగళవారం కందుకూరు అడ్డరోడ్డు వద్ద రాజేష్‌ను అదుపులోకి తీసుకుంది. డీఎస్పీ, సీఐతోపాటు ఎస్సై టి. శ్రీరామ్, పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

స్వమిత్వ సర్వే వేగంగా పూర్తి చేయాలి

● కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: స్వమిత్వ సర్వే వేగంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో ప్రకాశం భవనం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ప్రతి గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ పక్కాగా చేపట్టాలన్నారు. సేకరించిన చెత్తను ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లకు తరలించాలన్నారు. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులు వేగవంతం చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలకు పాలనా అనుమతులు తీసుకుని ప్రారంభించాలని చెప్పారు. సోషల్ ఆడిట్‌లో గుర్తించిన నగదును వెంటనే రికవరీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంపీడీఓలు క్షేత్రస్థాయిలో పదిహేను రకాల పనులను పరిశీలించి ఏరియా ఆఫీసర్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. సచివాలయ సిబ్బంది రెండు పూటలా బయోమెట్రిక్ హాజరు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను పూర్తి చేయాలన్నారు. వైద్యారోగ్య, అగ్రికల్చర్, హార్టికల్చర్, పశు సంవర్ధక శాఖ, జగనన్న పాలవెల్లువ తదితర అంశాలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో సీపీఓ వెంకటేశ్వర్లు, డీపీఓ నారాయణరెడ్డి, హౌసింగ్ పీడీ పేరయ్య, సచివాలయాల నోడల్ అధికారి ఉషారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మీరావలికి కలాం గోల్డెన్ అవార్డు



ఇంటర్నేషనల్ కలాం గోల్డెన్ అవార్డు అందుకున్న డాక్టర్ మీరావలి

ఒంగోలు మెట్రో: నగరంలోని ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ షేక్ మీరావలి చెన్నైలో కలాం బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ కలాం గోల్డెన్ అవార్డ్ అందుకున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు కలాం ప్రకాశం క్లబ్ లో కోశాధికారిగా సేవలందిస్తూ, విద్య రంగంలో తనకంటూ ప్రత్యేకత చాటుకుంటున్న మీరావలికి క్లబ్ సభ్యులు, మిత్రులు మంగళవారం అభినందనలు తెలిపారు.

ఉద్యోగాల్లో స్థిర పడాలి



అవగాహన కల్పిస్తున్న టెక్నాలజీ నిపుణుడు

ఒంగోలు సెంట్రల్: నైపుణ్యాల్లో పట్టు సాధించి మంచి ఉద్యోగాల్లో స్థిర పడాలని పేస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి అన్నారు. మంగళవారం అభివృద్ధి, సాంకేతికతపై వర్క్‌షాపు ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన క్లౌడ్ టెక్నాలజీ సంస్థ సీఈఓ, నిపుణులు అఖిల్, రమేష్ అవగాహన కల్పించారు. సాంకేతిక రంగంలో ప్రస్తుతం ఉన్న మార్పులు, ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో అవకాశం ఉన్న అంశాలపై దృష్టి సారించాలని కోరారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ సురేష్ దార, సీనియర్ అధ్యాపకులు ఎస్. గిరిబాబు, కోఆర్డినేటర్ హుసేన్ బాష, వంశీక్రిష్ణ పాల్గొన్నారు.

బెట్ట పరిస్థితి తట్టుకోవాలి



క్షేత్ర స్థాయిలో ప్రయోగాత్మకంగా వివరిస్తున్న డీఆర్‌సీ శాస్త్రవేత్తలు

ఒంగోలు సెంట్రల్: బెట్ట పరిస్థితులను తట్టుకునేందుకు రైతులు తగిన చర్యలు తీసుకోవాలని డీఆర్‌సీ వ్యవసాయాధికారులు శైలజారాణి, వెంకట శేషమ్మ కోరారు. ఆత్మ ఫార్మర్ ఓరియంటెడ్ పథకంలో భాగంగా మంగళవారం కొండపి మండలం అనకర్ల పూడిలో మిరప పంట సాగు చేయనున్న రైతు వేముల శ్రీరాములు పొలంలో పుసా హైడ్రోజల్‌నుఉచితంగా పంపిణీ చేశారు. వర్షాలు పడినసమయంలో నీటికి పుసా హైడ్రోజల్ తీసుకుని బెట్ట పరిస్థితుల్లో మొక్క అవసరాన్ని బట్టి విడుదల చేస్తుందని చెప్పారు. రైతు పొలంలో ప్రయోగాత్మకంగా వేసి ఫలితాన్ని చూస్తామని చెప్పారు. ఎకరాకి ఒకేజీ ఉచితంగా అందించనట్లుచెప్పారు.వీఏఏ భరత్ పాల్గొన్నారు.

ఎస్ఎస్ ట్యాంకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి



ఎస్ఎస్ ట్యాంకును పరిశీలిస్తున్న మేయర్ గంగాడ సుజాత, అధికారులు

ఒంగోలు సబర్బన్: నగరానికి మంచినీటిని అందించే ఎస్ఎస్ ట్యాంకుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నగర పాలక సంస్థ అధికారులను మేయర్ గంగాడ సుజాత ఆదేశించారు. మంగళవారం ఒంగోలు ఎస్ఎస్ ట్యాంకు-1 ను సందర్శించారు. తొలుత 18వ డివిజన్‌లోని వెంగముక్కలపాలెం వార్డు సచివాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

ప్రభుత్వ పథకాలతో రైతులకు ఆపన్నహస్తం

చీరాల టౌన్: పథకాలతో అన్నదాతలకు అండగా నిలవడంతో పాటుగా ప్రభుత్వం ఆపన్న హస్తం అందిస్తున్నదని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కె.రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కావూరివారిపాలెం గ్రామంలోని నక్కలవారిపాలెంలో స్ప్రింక్లర్ల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల పంట భూములను ఆర్‌బీకే, వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అన్నదాతలకు మరింత మేలు చేకూరేలా సబ్సిడీ పథకాలు, గిట్టుబాటు ధరలు, అందుబాటులో అన్ని రకాల ఎరువులు, పురుగు మందులు అందిస్తుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా వ్యవసాయం చేసే రైతులకు 5 ఎకరాల్లోపు ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీ, ఐదెకరాల కంటే ఎక్కువ పొలం ఉన్న వారికి 70 శాతం సబ్సిడీ అందిస్తుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ రాయితీ పరికరాలు కావాల్సిన వారు రైతు భరోసా కేంద్రాల్లో పట్టాదారు పాసుపుస్తకం, 1-బీ, తదితర దరఖాస్తులు అందించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది, రైతులు ఉన్నారు.



ధైర్యలక్ష్మీ దేవి అలంకరణలో కేశవస్వామిపేట చెన్నకేశవ ఆలయంలోని రాజ్యలక్ష్మి అమ్మవారు



కూరగాయల అలంకరణలో లాయరుపేట సాయిబాబా ఆలయంలోని రాజరాజేశ్వరీ దేవి



గాయత్రీదేవి అలంకరణలో కేశవస్వామిపేట కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలోని అన్నపూర్ణాదేవి



ఒంగోలు అన్నపూర్ణాదేవి అలంకరణలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు

జగన్మాతా పాహిమాం!

ఒంగోలు మెట్రో: సంత పేటలోని షిరిడీ సాయిబాబా మందిరంలో మంగళవారం విశేష పూజలు జరిగాయి. ఆధ్యాత్మిక ప్రవచకులు అగస్త్య రాజు శివ వారిచే దుర్గా వైభవం అనే అంశం పై అమ్మవారి విశిష్టతను వివరించారు. ఆధ్యాత్మిక ప్రవచకులు అగస్త్య రాజు శివ, దుర్గా వైభవం అనే అంశంపై అమ్మవారి విశిష్టత వివరించారు. అనంతరం సాయి మందిర నిర్వాహకులు అలహరి చెంచలరావు కమిటీ సభ్యులు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పొన్నూరు శ్రీనివాసులు.. ఆగస్త్యరాజు శివను సత్కరించారు.

ఒంగోలు మెట్రో: దసరా నవరాత్రుల్లో భాగంగా మంగళవారం నగరంలోని అమ్మవారు పలు రూపాల్లో దర్శనమిచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగం జరిగింది.

చీమకుర్తి: దేవీశరన్నవరాత్రి వేడుకలలో భాగంగా మూడోరోజు మంగళవారం చీమకుర్తి హరిహరక్షేత్రంలో అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధాన అర్చకులు అమ్మవారిని నూతన పట్టు వస్త్రాలతో అభిషేకాలు నిర్వహించి విశేష పూజలుతో భక్తులకు దర్శనం కల్పించారు.



చీమకుర్తి హరిహరక్షేత్రంలో అన్నపూర్ణ దేవి అలంకారంలో అమ్మవారు దర్శనం



కేశవస్వామిపేట కనకదుర్గాదేవి పొంగళ్ళ ఊరేగింపులో అమ్మవారి వేషధారులు

పేదల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష



కొలచనకోటలో మందులు అందిస్తున్న పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు విల్సన్ తదితరులు



ఇలపావులూరులో మందులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, కన్వీనర్

- ప్రతి పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం
- అన్ని రకాల అనారోగ్యాలకు ఉచిత వైద్య సేవలు, ఉచితంగా మందులు
- ఒంగోలు కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు సబర్బన్: పేదలు ఆరోగ్యంగా ఉండాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టిందని ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక నగరంలోని ముంగమూరు డొంక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ) ఆధ్వర్యంలో మంగళవారం శర్మ కళాశాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం క్యాంపు కార్యక్రమంలో మాట్లాడారు. పేద, బడుగు, బలహీన, మధ్య తరగతి వర్గాల వారి ఆరోగ్యాన్ని కాపాడటానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. పైసా ఖర్చు లేకుండా పెద్ద పెద్ద కార్పొరేట్ ఆస్పత్రుల్లో చేర్పించి పేదల ఆరోగ్యాన్ని బాగు చేసిన గొప్ప మానతావాది అని.. మహానేత డాక్టర్ వైఎస్సార్ సేవలను గుర్తు చేశారు. ప్రస్తుతం ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రూ. 1000 దాటిన ఎలాంటి వ్యాధులకైనా ఆరోగ్య శ్రీలో అవకాశం కల్పించి పేదల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని పేర్కొన్నారు. ఒక పక్క ఆరోగ్య శ్రీ పథకాన్ని సమర్థవంతంగా నడిపిస్తూనే మరోపక్క ప్రతి వార్డు, గ్రామ సచివాలయం పరిధిలో ఇప్పటికే ప్రతి ఇంటింటికీ ఏఎన్ఎంలను, ఆశా వర్కర్లను, వలంటీర్లను పంపి వైద్య పరీక్షలు చేయించారన్నారు. ఆ తరువాత ఆయా యూపీహెచ్‌సీలు, పీహెచ్‌సీల పరిధిలో సచివాలయాల ఆధారంగా క్యాంపులు నిర్వహించి వైద్య పరీక్షల కేంద్రాలు నిర్వహించి మరీ ఉచితంగా మందులు ఇస్తున్నారని చెప్పారు. పెద్ద వ్యాధులు ఉంటే ఆరోగ్య శ్రీ రెఫరల్ వైద్యశాలలకు పంపిస్తామని వివరించారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొన్ని ఆపరేషన్లకు ఆరోగ్య శ్రీలో అవకాశం లేకపోతే ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి.. ఎల్ఓసీ ఇప్పించి అయినా ఉచితంగా చేయిస్తారని తెలిపారు.

ఆరోగ్య సురక్షతో ప్రజలందరికీ మేలు

మద్దిపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలందరికీ మేలు జరుగుతుందని మద్దిపాడు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మండవ అప్పారావు అన్నారు. మంగళవారం కొలచనకోటలో జరిగిన జగనన్న ఆరోగ్యసురక్ష మెడికల్ క్యాంప్‌లో మాట్లాడారు. ప్రజలందరికీ మేలు చేయాలన్న సంకల్పంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దడం కోసం ఆయన ఫ్యామిలీ ఫిజిషియన్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు చేపట్టారని, మెడికల్ క్యాంప్‌లో మెరుగైన వైద్య చికిత్సలు అవసరమైన వారికి వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోవడానికి సిఫారసు చేస్తున్నారన్నారు. 215 మందిని పరీక్షించారు. అవసరమైన వారిని కార్పొరేట్ వైద్యశాలలకు సిఫారసు చేశారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నారా సుబ్బారెడ్డి, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు విల్సన్, మాజీ సర్పంచ్ సింగయ్య, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ బి. అనసూయ దేవి, క్యాన్సర్ వ్యాధి చికిత్సనిపుణులు ఏ. కిషన్‌బాబు, మద్దిపాడు పీహెచ్‌సీ డాక్టర్లు ఆనంద మోహన్ జగదీష్, డాక్టర్ శిరీష, ఆప్తాల్మిక్ ఆఫీసర్ జయరాజు పాల్గొన్నారు.

చీమకుర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చీమకుర్తి మండలం ఇలపావులూరులో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అన్నారు. జెడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు, పార్టీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లుతో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ రత్తయ్య, పార్టీ నాయకులు చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు. సంతనూతలపాడులో ఎంపీపీ బి.వి జయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్, స్థానిక సర్పంచ్ దర్శి నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగులకు మందులను పంపిణీ చేశారు.

నకిలీ స్టాంపుల కుంభకోణం దారుణం

- వెలికితీసిందే వైఎస్సార్ సీపీనే..
- నా స్థలం ప్రహరీని కూల్చడంతో పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు
- నేడు బాలినేని ఆదేశాలతో కేసు నమోదు..దర్యాప్తు ముమ్మరం
- వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుండూరి రవిబాబు



మాట్లాడుతున్న చుండూరి రవి, ఎంపీపీ మల్లికార్జునరెడ్డి

ఒంగోలు: నకిలీ స్టాంపుల కుంభకోణం వెలికితీసిందే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని , అనంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడంతో పాటు సిట్ దర్యాప్తు కూడా చేపట్టేలా మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చొరవ తీసుకున్నారని ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుండూరి రవిబాబు అన్నారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాట్లాడారు. కిమ్స్ ఆసుపత్రి సమీపంలో తనకు ఒకటిన్నర ఎకరా పొలం ఉందని, దానిని కొనుగోలు చేసుకుని ప్రహరీ నిర్మించామన్నారు. అయితే ఇటీవల ఒక మహిళ యంత్రం సాయంతో దానిని ధ్వంసం చేయడంతో తాము ప్రశ్నించగా.. తన తండ్రి వీలునామా రాశారంటూ చెప్పిందన్నారు. అయితే దస్తావేజులు చూపించకపోవడంతో తాలూకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పారు. తన స్థలం వ్యవహారంలో అనేక మంది కలుగ జేసుకుంటుండటంతో వారందరినీ బాలినేని వద్దకు తీసుకువెళ్ళి వాస్తవాలు తెలుసుకున్నామని చెప్పారు. అనంతరం తాలూకా పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై బాలినేని చొరవతో సిట్ ఏర్పాటైందన్నారు. అదే విధంగా విజిలెన్స్ కమిటీ సభ్యునిగా తాను ఉన్నందువల్ల కమిటీ సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు చెప్పారు. కొంతమంది అమాయక ఎస్సీలను అడ్డం పెట్టుకుని నకిలీ పత్రాలు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని రాజకీయం చేయడం ద్వారా సమస్యను పక్కదారి పట్టించవద్దని టీడీపీ వారికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. 2015 నుంచి 2019 మధ్య హైదరాబాదులో ఉండే గుండవరపు నారాయణ అనే వ్యక్తి వచ్చి టీడీపీ ఆఫీసు చుట్టూ తిరిగి తన స్థలం ఆక్రమణకు గురైందని ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, కానీ నేడు దర్యాప్తు చేస్తున్న విషయం తెలుసుకోవాలన్నారు. ఈ కేసులో ఎంతోమంది ఉన్నారని.. దర్యాప్తునకు ఆలస్యం అవుతుందని చెప్పారు. ఒంగోలు ఎంపీపీ పల్లప్రోలు మల్లిఖార్జునరెడ్డి మాట్లాడుతూ నకిలీ స్టాంపుల కుంభకోణంలో అనుచరులకు బాలినేని కొమ్ముకాస్తున్నారంటూ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

సబ్సిడీపై శనగల పంపిణీ

ఒంగోలు రూరల్: మండలంలోని శనగ రైతులకు వారి ప్రధాన పంటైన పప్పు శనగ పంటకు కావల్సిన విత్తనాలను 40 శాతం సబ్సిడీపై ఇస్తున్నట్లు ఒంగోలు మండల వ్యవసాయాధికారి జి.కిషోర్‌బాబు తెలిపారు. మండలంలో రబీ సీజన్‌లో నాలుగువేల నుంచి ఐదువేల హెక్టార్లు శనగ సాగు చేస్తారని తెలిపారు. ఈ నెల 18 నుంచి జేజీ 11, కాక్ 2 రకం విత్తనాలను రైతులకు సీజన్ కంటే ముందుగానే రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గతంలో ఎకరాకు 25 కేజీలు ఇచ్చేవారని ఈ సంవత్సరం 40 కిలోల విత్తనాలు ఇస్తామని తెలిపారు. ఈ నెల 18 నుంచి అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతులు తమ ఆధార్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. జేజీ రకం క్వింటాకు పూర్తి ధర రూ.8100 కాగా 40 శాతం సబ్సిడీ రూ. 3240 పోను రైతులు కేవలం 4860 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. కాక్ 2 రకం క్వింటాకు పూర్తి ధర రూ.14050 కాగా 40 శాతం సబ్సిడీ 5620 పోను రైతులు కేవలం రూ. 8430 చెల్లించాల్సి ఉంటుందన్నారు. రైతులకు సకాలంలో తాము పేరు నమోదు చేసుకుని ఎంత మొత్తంలో విత్తనాలను కావాల్సింది రిజిస్టర్ చేసుకోవాలని ఒంగోలు మండల వ్యవసాయాధికారి తెలిపారు.

ఉజ్వల యోజనతో లబ్ధి పొందండి

ఒంగోలు సెంట్రల్: కేంద్ర ప్రభుత్వ పేదల కోసం ప్రధాని ఉజ్వల యోజన పథకం ప్రవేశ పెట్టి గ్యాస్ కనెక్షన్‌లు అందిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి.వి శివా రెడ్డి కోరారు. స్థానిక గ్యాస్ ఏజెన్సీల వద్దకు వెళ్లి ఈ- కైవైసీ చేసి అర్హులైన తెల్ల రేషన్ కార్డు దారులు ఉపయోగించుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

చదవడం మాకు ఇష్టం



చదవటం మాకిష్టం కార్యక్రమంలో చిన్నారులు

ఒంగోలు మెట్రో: ఒంగోలు గ్రంథాలయంలో దసరా సెలవుల్లో చదవడం మాకిష్టం కార్యక్రమం మంగళవారం మూడో రోజు నిర్వహించారు. ఉదయం 10 పది గంటల నుంచి పుస్తక సమీక్ష, కథ చెప్పడం, కథలు చదివించటం. మధ్యాహ్నం 12 వరకు డ్రాయింగ్ నేర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది యం. శ్రీనివాసులు, పి.ఇమ్మానుయేలు, యస్.అనిల్ బాబు, టి. గోవిందమ్మ పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవిని దర్శించుకున్న శిద్దా

ఒంగోలు: దసరా శరన్నవ రాత్రుల ఉత్సవాల సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రి దసరా నవరాత్రుల ఉత్సవాల్లో అన్నపూర్ణాదేవిగా దర్శనం ఇచ్చిన కనక దుర్గాదేవిని రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నేత శిద్దా రాఘవరావు మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం మల్లీశ్వరస్వామి వారికి పూజలు చేశారు. ఆలయ ఈవో రామారావు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆలయ అర్చకులు తదితరులు శిద్దా రాఘవరావును ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి తీర్థప్రసాదాలతోపాటు వేద ఆశీర్వచనాలు అందించారు.



వేద ఆశీర్వచనం పొందుతున్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు

రూ.40 లక్షల మిగులు బడ్జెట్‌తో ఆమోదం

చీమకుర్తి: మండల పరిషత్ పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.40లక్షల మిగులు బడ్జెట్‌తో సభ్యులు ఆమోదం తెలిపారు. ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రూ.30.57 కోట్ల ఆదాయంతో మరియు రూ.30.17 కోట్ల వ్యయంతో బడ్జెట్‌ను ప్రతిపాదించారు. సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించారు. తొలుత వివిధ శాఖలపై పలువురు అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. జెడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు, ఏట సీతా రామారావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు అధికారులు పాల్గొన్నారు.

భావన్నారాయణుడి గ్రామోత్సవం

చినగంజాం: స్థానిక భావన్నారాయణ స్వామి ఆలయం 16వ వార్షికోత్సవం పురస్కరించుకొని మూడో రోజు హనుద్వాహనంపై భావన్నారాయణ స్వామి గ్రామోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామి వారికి విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. సాయంత్రం భావన్నారాయణుడి హనుమద్వాహనంపై అలంకరించి చినగంజాం గ్రామ వీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివనారాయణ, రామానుజంతో పాటు సేవాదళ సభ్యుడు జీ పిచ్చయ్య పాల్గొన్నారు.



హనుద్వాహనంపై భావన్నారాయణుడి గ్రామోత్సవం

పన్ను వసూలు చేయాలి



ఎన్‌జీఓ కాలనీ సచివాలయంలో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు సబర్బన్: నగరంలో నెలవారీ లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని పన్నులు వసూలు కార్యక్రమం చేపట్టాలని ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు ఆదేశించారు. మంగళవారం ఎన్‌జీఓ కాలనీ వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలోని రికార్డులు పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వేపై ఆరా తీశారు. సర్వే పురోగతి గురించి అడ్మిన్‌ను అడిగి తెలుసుకున్నారు.

సోనా బోట్లతో తీవ్ర నష్టం

కొత్తపట్నం: ఆంధ్రప్రదేశ్ మత్స్యకార వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పేర్ల విజయచందర్‌ను విజయవాడలోని బీసీ భవన్‌లో మంగళవారం మత్స్య, పాడి శాఖ మంత్రి సిదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్పొరేషన్ డైరెక్టర్ వాయల సుమతి మాట్లాడుతూ చెన్నై ప్రాంతాల నుంచి ఇక్కడకు వస్తోన్న సోనా బోట్లు చేపలన్నీ తరలించుకు పోతుండటంతో స్థానిక మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే సబ్సిడీ బోట్లు, వలలు, ఇంజన్లు ఇవ్వాలని చైర్మన్ దృష్టికి తీసికెళ్లారు. రొయ్యల చెరువు రైతులకు కూడా ఏరియేటర్లు, విద్యుత్ మోటార్లు ఇవ్వాలని కోరారు. చైర్మన్ విజయ్‌చందర్‌ను సన్మానించారు. బీసీ కార్పొరేషన్ ఎండీ బీమశంకరరావు, మాజీ చైర్మన్ కోలా గురువులు, హెల్ఫేర్ అసిస్టెంట్ వాయల గిరీష్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

బొగ్గులకొండ పీఠాధిపతి అస్తమయం

బల్లికురవ: మండలంలోని కూకట్లపల్లి గ్రామ సమీపంలోని బొగ్గులకొండ కైలాసాశ్రమ పీఠాధిపతి సూర్యప్రకాశనంద శ్రీపార్వతీదేవి యోగీశ్వర సరస్వతిస్వామి మంగళవారం ఉదయం అనారోగ్యంతో చనిపోయారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి సమీపంలోని దమ్మాలపాడు గ్రామానికి చెందిన స్వామిజీ ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు యజ్ఞాలు, యాగాలు చెయ్యాలన్న సంకల్పంతో 1985లో బొగ్గులకొండ ప్రాంతానికి వచ్చారు. సుమారు 3 ఎకరాల స్థలం సేకరణ తో భక్తుల సహకారంతో కామాక్షి అమ్మవారి ఏకాంబేశ్వరుడి ఆలయం నిర్మించి ప్రతిష్ఠించారు. దిగంబర స్వామిగా రెండు తెలుగు రాష్ట్రాలోని భక్తులకు స్వామిజీపై అపారమైన నమ్మకం ఉండేది.